క్లుప్తంగా

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం



వావిలేటిపాడులో అంగన్‌వాడీ చిన్నారులను పరీక్షిస్తున్న డాక్టర్ కావ్య

జరుగుమల్లి: ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జరుగుమల్లి పీహెచ్‌సీ వైద్యురాలు కావ్య పేర్కొన్నారు. వావిలేటిపాడు గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా 82 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులను పరీక్షించారు. కార్యక్రమంలో హరిత, రాధ, స్వాతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు, బియ్యం పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న విజయర్ కుమార్‌రెడ్డి

కనిగిరి రూరల్: దివంగత విశ్రాంత వ్యవసాయాధికారి సూరసాని లక్ష్మీ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని వృద్ధులకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. ఆయన పెద్ద కుమారుడు, కోడలు విజయ్ కుమార్‌రెడ్డి, శివలక్ష్మీ దంపతులు గురువారం వృద్ధాశ్రమంలో, దివ్యాంగుల ఆశ్రమంలో, భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు, అనాథలకు, వృద్ధులకు దుప్పట్లు, బియ్యం, స్వీట్లు పంపిణీ చేశారు. సూరసాని బ్రహ్మానంద రెడ్డి, గోవిందరెడ్డి, కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బైకు అదుపుతప్పి యువకునికి గాయాలు

హనుమంతునిపాడు: బైక్ అదుపుతప్పి యువకునికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలో కొండారెడ్డిపల్లి ఎస్సీ కాలనీ సమీపంలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే..కొండారెడ్డిపల్లి దళితవాడకు చెందిన శెట్టి తిరుపతయ్య కుమారుడు శెట్టి రామకృష్ణ, అదే గ్రామానికి చెందిన ఉస్తేల సంతోష్‌లు హనుమంతునిపాడు నుంచి బైక్‌పై ఇంటికి వెళుతుండగా బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో శెట్టి రామక్రిష్ణకు తలకు, కాళ్లకు గాయాలయ్యాయి. క్షతగాత్రుని 108 వాహనం ద్వారా కనిగిరి తరలించారు.

ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

వెలిగండ్ల: బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం 2024–25లో ఒకటో తరగతిలో ప్రవేశానికి మార్చి 5 నుంచి 24వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ దాసుప్రసాద్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో పేదలు, అనాథలు, దివ్యాంగులు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన తరగతుల వారికి 25 శాతం సీట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 25వ తేదీ లోగా సచివాలయాలు, నెట్ సెంటర్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అక్రమ మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యంతో సింగరాయకొండ పోలీసులు

సింగరాయకొండ(మర్రిపూడి): రైలులో అక్రమంగా తీసుకొస్తున్న తెలంగాణ రాష్ట్ర మద్యం 8 బాటిళ్లు స్వాధీనం చేసుకుని నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయని చెప్పారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. తనిఖీలో సెబ్ ఎస్సై దయాకర్ పాల్గొన్నారు.

ఉప పశు వైద్య కేంద్రాల తనిఖీ



మందులు పరిశీలిస్తున్న పశు వైద్యాధికారి

హనుమంతునిపాడు: మండల పరిధి వాలిచర్ల ఆర్‌బీకేలో ఉప పశు వైద్య నిర్వహక శాఖను మార్కాపురం డివిజన్ పశు వైద్య అధికారి డి.వెంకటసుబ్బయ్య గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. జీవాలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు



దద్దాల నారాయణను సన్మానిస్తున్న కౌన్సిలర్ సత్యవతి, స్థానిక నాయకులు



ఇంటింటి ప్రచారంలో దద్దాల నారాయణ యాదవ్

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ
- పట్టణంలో దద్దాల నారాయణ జోరుగా ప్రచారం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో లబ్ధి పొందని కుటుంబం లేదని ఆ పార్టీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 14వ వార్డులో జరిగిన ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ప్రచారంలో ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కౌన్సిలర్ దేవకి సత్యావతి, రంగారావుల అధ్వర్యంలో దద్దాల నారాయణ యాదవ్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందించారని కొనియాడారు. సంక్షేమ లబ్ధిదారులంతా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సంక్షేమ మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టి పేదవారి కళ్లల్లో ఆనందం నింపిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం అయితే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, తమ్మినేని సుజాతారెడ్డి, సిరుపగోవర్ధన్‌రెడ్డి, చింతం శ్రీను, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే ఖాశింసా, పండ్ల ఖాదర్, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, సీహెచ్ కిషోర్, కౌన్సిలర్లు దాసరి మురళీ, పులి శ్రీనివాసులరెడ్డి, పెన్నా ఏడుకొండలు, రామనబోయిన శ్రీను, శ్రీరాం సతీష్, దేవకి రాజీవ్, దేవరాజ్, షఫీ జాస్మిన్, పసుపులేటి దీప, జి.అబ్రహం లింకన్, ఎస్‌కే ఖాజా, డాక్టర్ రసూల్, డి.చెంచులు, చెరుకూరి చిన కాశయ్య, ఏఎంసీ డైరక్టర్లు బొట్టు శ్రీను, బాదం సత్యం, కొండయ్య, కె.రామసుబ్బారెడ్డి, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, నాగూర్‌బీ, భారతీ, నాగమణి స్థానిక నాయకులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

నిబంధనలు కచ్చితంగా పాటించాలి

- రాజకీయ సమావేశం ఏదైనా అనుమతి తీసుకోవాల్సిందే
- వ్యక్తిగత విమర్శలు, ఆధారాలు లేని ఆరోపణలు చేసుకున్నా చర్యలు తప్పవు
- డబ్బు, మద్యం పంపిణీని అడ్డుకునేందుకు పటిష్టమైన నిఘా
- రాజకీయ పార్టీ నాయకులతో రిటర్నింగ్ అధికారి విద్యాధరి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఓ విద్యాధరి

కందుకూరు: సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సబ్‌కలెక్టర్ విద్యాధరి అన్నారు. ఎన్నికల కోడ్ అమలుపై గురువారం స్థానిక కార్యాలయంలో రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించారు. ఈసీ నిబంధనల ప్రకారం ఎటువంటి రాజకీయ సమావేశం నిర్వహించినా, ప్రచారం చేసినా కచ్చితంగా అనుమతి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, మైక్, వాహనాలు, వీడియో వ్యాన్‌లకు ఇలా ప్రతిదానికి ఆర్‌ఓ అనుమతి తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు పంపిణీ చేసే పాంప్లెట్స్‌పై తప్పనిసరిగా ప్రచురణకర్త, ప్రింటింగ్ ప్రెస్ పేర్లు ఉండాలన్నారు. అవి లేకుండా పాంప్లేట్స్ పంపిణీ చేస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. ఒంగోలు, విజయవాడ ప్రాంతాల్లో వీటిని ప్రింట్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. తన పరిధిలో అంశాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వెంటనే అనుమతులు ఇచ్చేందుకు అన్ని పోలీస్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, రవాణాశాఖ తదితర శాఖల అధికారులతో సింగిల్ విండో సిస్టం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి రాజకీయ సమావేశం నిర్వహించాలన్నా ఆర్‌ఓ అనుమతి తీసుకోవాలని సూచించారు. తన పరిధిలోని లేని అంశాలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్నికల అధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

వ్యక్తిగత విమర్శలు చేయొద్దు

రాజకీయ పార్టీలు తమ ప్రచారాల్లో భాగంగా చేసే ఆరోపణలు, విమర్శలు కేవలం తమ విధానాలకు మాత్రమే పరిమితమై ఉండాలని, వ్యక్తిగత విమర్శలు చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. అలాగే పార్టీలకు సంబంధించి స్టార్ క్యాంపెయినర్ వచ్చి ప్రచారం చేసే సందర్భంలో వారితో స్థానిక అభ్యర్థి వేదిక పంచుకుంటే దానికి సంబంధించిన ఖర్చు మొత్తాన్ని అభ్యర్థుల ఖాతాలోనే జమ చేస్తామని చెప్పారు. నగదు రూపంలో రూ.20వేలకు మించి ఎక్కడా పంపిణీ చేయకూడదు. కులాలు, మతాలు ఆధారంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశామని, నిబంధనలు పాటించాలన్నారు. ఈ నెల 16 నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధనలు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అమల్లో ఉంటాయని చెప్పారు. ఈ నిబంధనల ఉల్లంఘించే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టం –1951లోని నిబంధనలకు అనుగుణంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎ శ్రీనివాస్, సీఐ నఫీజ్‌బాష, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్టా మహోత్సవం



గంగామాత విగ్రహమూర్తి, బొల్లావులను ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు



ప్రతిష్టా మహోత్సవంలో ఏర్పాటుచేసిన హోమ గుండం, కలశాలు

సీఎస్‌పురం(పామూరు): మండల కేంద్రమైన సీఎస్‌పురం డీజీపేట రోడ్డులో నూతనంగా నిర్మించిన గంగామాత ఆలయంలో గంగామాత విగ్రహప్రతిష్టా మహోత్సవం భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం విఘ్నేశ్వరపూజ, నవగ్రహ అష్టదిక్పాకల పూజలు రుత్వికులు వేదమంత్రాల మధ్య నిర్వహించారు. అనంతరం అష్టదిక్పాలక, నవగ్రహ, శక్తిదేవతా హోమాలు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీచక్రార్చన, దేవీఖడ్గమాల హోమ ప్రకరణం చేశారు. గంగామాత మూలవిగ్రహమూర్తి, ఉత్సవమూర్తి, బొల్లావులను ఉత్సవంగా నూతన ఆలయానికి చేర్చారు. ఈ సందర్భంగా మూల, ఉత్సవ విగ్రహమూర్తులకు వేదమంత్రాలతో జలాదివాసం నిర్వహించారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

- డీఎస్పీ రత్నాకర రామరాజు
- పట్టణంలో సీఆర్‌పీఎఫ్, పోలీసుల బలగాల కవాతు



కనిగిరిలో కవాతు చేస్తున్న ప్రత్యేక పోలీసు బలగాలు

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును స్వేచ్ఛగా, ప్రశాంతంగా వినియోగించుకోవాలని కనిగిరి డీఎస్పీ రత్నాకర రామరాజు అన్నారు. డీఎస్పీ ఆర్ రామరాజు ఆధ్వర్యంలో గురువారం పట్టణ పుర వీధుల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీసు సిబ్బంది సుమారు 170 మంది పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆర్ రామరాజు మాట్లాడుతూ సామాన్య ఓటరు కూడా ఓటును స్వేచ్ఛగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల విధుల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు ఉంటాయని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా, భయభ్రాంతులకు చేసినా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టినా ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని సీఐలు దాసరి వెంకటేశ్వరరావు, ఎస్సైలు త్యాగరాజు, శివనాగరాజు, సురేష్‌బాబు పాల్గొన్నారు.

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా



బోల్తా పడిన టిప్పర్

వలేటివారిపాలెం: అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సంఘటన గురువారం సాయంత్రం పెట్రోల్ బంకు సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. 167బీ నేషనల్ హైవేకు రోడ్డుకు కంకరు తోలే క్రమంలో టిప్పర్ నుంచి కంకర రోడ్డుకు సైడ్స్ అన్‌లోడ్ చేస్తుండగా టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్‌కు ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అక్కడున్న సిబ్బంది ఊపిరి తీసుకున్నారు.

నేడు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పామూరు: మండలంలోని తూర్పు కట్టకిందపల్లె సచివాలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. వైద్యశిబిరాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు కరేడు రెండో సచివాలయం పరిధిలోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటుతో ప్రజాస్వామ్య పరిరక్షణ



ఉపాధి కూలీలకు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

హనుమంతునిపాడు: ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటరు ఓటుహక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య బద్ధగా మంచి నాయకులను ఎన్నుకొని రాష్ట్రాభివృద్ధికి కృ షి చేయాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, వేములపాడు, తాటిచెట్లపల్లి గ్రామాల్లో ఉపాధి పనులను గురువారం పరిశీలించి ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె కూలీలకు సమాజం మారాలంటే ప్రతి ఓటరు ఓటుతో మంచి నాయకులను ఎన్నుకొని ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోడలపై స్తంభాలపైన ప్రహరీలపై ఎటువంటి రాజకీయ పార్టీ వాల్‌పోస్టర్లు అంటించరాదన్నారు. ఏపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

10 మంది జూదరుల అరెస్టు

హనుమంతునిపాడు: మండలంలోని ముప్పాళ్లపాడు పంచాయతీ ఇరగారెడ్డిపల్లి గ్రామ సమీపంలో పొలాల్లో కోడి పందేల శిబిరంపై దాడి చేసి 10 మంది జూదరులను అరెస్టు చేశారు. దాడిలో వారి వద్ద నుంచి రూ.11,500, 2 కోళ్లు, 5 ద్విచక్ర వాహనాలు, 9 సెల్‌ఫోన్లు, 12 కత్తులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను శుక్రవారం కోర్టులో హాజరుపరుస్తామని ఎస్సై కె.శివనాగరాజు తెలిపారు.

780 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం నిర్వహించిన వేలంలో 780 పొగాకు బేళ్లను వ్యాపారులు పోటాపోటీగా కొనుగోలు చేశారు. కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాల రైతులు 857 బేళ్లను వేలానికి ఉంచగా వాటిలో 780 కొనుగోలయ్యాయి. వివిధ కారణాలతో 77 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.231, కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.228.58 పలికిందని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు వివరించారు.

గుండెపోటుతో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మృతి



శ్రీనివాసులు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు.

గుడ్లూరు: వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు చేవూరు ఎంపీటీసీ, రామాయపట్నం పోర్టు అభివృద్ధి మండలి సభ్యులు నక్కల శ్రీనివాసులు (60) బుధవారం రాత్రి మృతి చెందాడు. నాలుగురోజుల క్రితం అనారోగ్యానికి గురైన శ్రీనివాసులను చెన్నైలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గుండెపోటుకు గురై మృతి చెందాడు. గురువారం ఉదయం ఆయన మృతదేహానికి చేవూరుకు తీసుకువచ్చారు. రాజ్యసభ సభ్యుడు బీదా మస్తానరావు, కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రామధుసూదన్ యాదవ్‌లు చేవూరులో ఆయన గృహానికి చేరుకొని నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఓదారుస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. పార్టీ సీనియర్‌నాయకుడి గా బీసీ వర్గంలో బలమైన పట్టున్న నాయకుడు శ్రీనివాసులు అన్నారు. మంచి మనసున్న ఆత్మీయుడిని కోల్పోయామన్నారు.



ఇంటింటి ప్రచారంలో బుర్రా దంపతులు

వెల్లువెత్తిన అభిమానం

- ఇంటింటి ప్రచారంలో బుర్రా దంపతులకు ఘన స్వాగతం

కందుకూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 6వ వార్డు కోటకట్ట వీధిలో బుర్రా దంపతులకు ఘన స్వాగతం లభించింది. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.రఫీ ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం యువకులు, మహిళలు గజమాలలతో సత్కరించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో చేసిన మంచిని, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి మరో సారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మైనార్టీ వర్గాలైన ముస్లిం సోదరులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచిందన్నారు. కందుకూరు పట్టణంలో పెద్ద సంఖ్యలో ఉన్న ముస్లింలకు తను నిత్యం అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చిన తన వద్దకు రావచ్చంటూ బుర్రా భరోసా కల్పించారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలు చేసే అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. గతంలో ముస్లింలకు అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఏ ఒక్క హామీని నేరవేర్చకుండా మోసం చేశాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్‌డీ నసీర్, సొహల్, నయిమ్, అన్వర్, అమీర్, సచివాలయ కన్వీనర్ షేక్ షాముల్ హమీద్, జేసీఎస్ కో ఆర్డినేటర్ డీసహెచ్.మాలకొండయ్య, నాయకులు గణేషం గంగిరెడ్డి, గాంధీ, గొర్రెపాటి శ్రీను, రేణమాల అయ్యన్న, రవీంద్ర, దాసరి బాలాజీ, జిల్లెళ్లమూడి కోటేశ్వరరావు, తల్లపనేని గోపి, రావూరి శ్రీనుపి.వెంకటరమణయ్య, తలారి ప్రసన్న కుమారి, షేక్ రహీం, కందగడ్డ వెంకటేశ్వర్లు, హారూన్, రేణమాల మహేష్, జంగిలి యేసోబు, తోడల ఆదాము, పల్నాటి చెన్నయ్య, అబ్దుల్ రజాక్, జానీబాషా, గౌస్, మతీనా, ఈశ్వరమ్మ, కామాక్షినాయుడు, దేవరకొండ ఆదిలక్ష్మి, ధరణి, రేఖ కాంతం, సరళ, మస్తానమ్మ, శ్రీరామకుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయండి

- బూత్ కమిటీల సమావేశంలో బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుర్రా

కందుకూరు: ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన బూత్ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో పేదలకు న్యాయం జరగాలంటే వైఎస్సార్ సీపీ గెలవాల్సిందేనని, సంక్షేమ పథకాల ద్వారా వేల కోట్ల లబ్ధిని పేదలకు అందించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేసిన మంచిని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ప్రతి గ్రామంలో పార్టీ బలాబలాలను అంచనా వేసుకుని ముందుకు సాగాలని, పార్టీ నుంచి ఆదేశాలకు అనుగుణంగా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. గ్రామాల్లో పార్టీ క్యాడర్ మొత్తాని కలుపుకుని ముందుకు సాగాలన్నారు. పార్టీకి దూరంగా, అసంతృప్తిగా ఉన్న నాయకులను పార్టీ కోసం పనిచేసేలా చూడాలన్నారు. బూత్ లెవల్ నాయకులంతా త్వరలో జరగనున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఏ అవసరం ఉన్నా అండగా ఉంటానని, కానీ పార్టీని బలోపేతం చేసే పనిని మాత్రం క్షేత్ర స్థాయి నాయకులు తీసుకోవాలన్నారు. గత ఎన్నికలను మించి మెజార్టీ సాధించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ నాయకత్వమంతా సమష్టిగా పనిచేస్తే సులభంగా విజయం సాధిస్తామన్నారు. రెండు నెలల పార్టీ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషక కేంద్రాలుగా అంగన్‌వాడీలు



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున సీడీపీఓ



శామీరపాలెంలో పోషక వారోత్సవాలు

కందుకూరు రూరల్: సంపూర్ణ పోషక కేంద్రాలు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని ఐసీడీఎస్ సీడీపీఓ షరిష్ట ప్రకాశం అన్నారు. మండలంలోని మాచవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం–3లో గురువారం పోషన్ పక్వాడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచి మంచి పౌష్టికాహారం అందిస్తే ఎత్తుకు తగ్గ బరువుతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరుధాన్యాల వాడకంతో రక్తహీనత సమస్య తొలగిపోతుందన్నారు.సూపర్‌వైజర్ ప్రభావతి పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలోని శామీరపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సునీత పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. తక్కువ ధరకు లభ్యమయ్యే పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలు, కోడిగోడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. పోషకాహారాలు తీసుకోవడం ద్వారా గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు రక్తహీనత మెరుగవుతుందని తెలిపారు.

కందుకూరు: రక్త హీనత నివారించేందుకు పోషకాహారం తీసుకోవాలని సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ అన్నారు. పోషకాహార పక్షోత్సవంలో భాగంగా కృష్ణబలిజ సంఘం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పోషకాహార ఉత్సవాల్లో మాట్లాడారు. ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.

ఘనంగా ప్రపంచ డౌన్ సింద్రోమ్ దినోత్సవం

కందుకూరు రూరల్: ప్రంపచ డౌన్ సింద్రోమ్ దినోత్సవం సందర్భంగా కందుకూరు కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయం కృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడారు. అనంతరం డౌన్ సింద్రోమ్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. వాసవీ సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, యువ సేవా సమితి నిర్వాహకులు పొడపాటి చక్రి, వాసవీ క్లబ్ ప్రతినిధి గుర్రం అల్లూరయ్య, అద్దంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.